




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం
25 మే 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## జగన్ మళ్లీ సీఎం అవుతారని చంద్రబాబుకు భయం పట్టుకుంది: అంబటి రాంబాబు

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్న అంబటి

అందుకే చంద్రబాబు వైసీపీపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శ

చంద్రబాబు, లోకేష్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపణ





## ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనం: నారా లోకేష్

విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ రద్దు కాలేదని ప్రభుత్వం స్పష్టీకరణ

పశ్చిమాసియా యుద్ధం కారణంగా నెలరోజులు ఆలస్యం

పాఠశాలలు తెరిచేనాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

యూనిఫాం, బూట్లు, బ్యాగ్‌ల సరఫరాకు కొంత సమయం

వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్న మంత్రి నారా లోకేష్

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పూర్తిగా నిలిపివేసిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఈ ప్రచారం వందశాతం అవాస్తవమని, కిట్ల పంపిణీని ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు..

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

ఆర్‌డీఎస్ఎస్ పథకంలో చేరేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

వ్యవసాయ కనెక్షన్లు మినహా అందరికీ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు నిర్ణయం

మీటర్ల ఖర్చును 60:40 నిష్పత్తిలో భరించనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

వినియోగదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదన్న ప్రభుత్వం

గత ప్రభుత్వ ఒప్పందాన్నే తాము ముందుకు తీసుకెళ్తున్నామన్న మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో వ్యవసాయ కనెక్షన్లు మినహా అన్ని విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్ఎస్)లో చేరాలన్న ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం సమావేశమైన కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ



# ప్రస్తుతానికి ఇబ్బందులు తప్పవు

వలసల విధానాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాం

వీసాల జారీలో మెరుగైన వ్యవస్థ తీసుకొస్తున్నాం

వలసలను స్వాగతించే అతిపెద్ద దేశం అమెరికా

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టీకరణ

విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ

మార్పుల వల్ల చట్టబద్ధమైన వలసలు ప్రభావితం కాకూడదన్న జైశంకర్

న్యూఢిల్లీ: వీసాల జారీ విషయంలో మరింత మెరుగైన వ్యవస్థను తీసుకురావాలన్నదే తమ ఉద్దేశమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెప్పారు. వలసల విధానాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టామని, ఈ మార్పు సమయంలో కొన్ని ఆటంకాలు, ఇబ్బందులు ఉండొచ్చని అన్నారు. చట్టబద్ధమైన వలసదారులకు ప్రయోజనం చేకూర్చేలా అంతిమంగా ఒక సమర్థవంతమైన వ్యవస్థను తీసుకురావాలన్నదే తమ ఉద్దేశమని తేల్చిచెప్పారు.



# ఒప్పందానికి చేరువలో..

అమెరికా-- ఇరాన్ ఒప్పందం ఖరారు!

అమెరికా షరతులకు ఇరాన్ అంగీకారం

యురేనియం వదిలించుకోవడానికి సిద్ధం


హార్ముజ్ తెరవడానికి గ్రీన్‌సిగ్నల్

సమయం అనుకూలంగా ఉంది

ఒప్పందానికి తొందరొద్దని చెప్పా

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్ : పశ్చిమాసియాలో కల్లోలానికి తెరదించి.. శాంతి, స్థిరత్వం నెలకొల్పడానికి అడుగులు ముందుకు పడుతున్నాయి. యుద్ధాన్ని ముగించి, హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచి, శుద్ధిచేసిన యురేనియం నిల్వలను ఇరాన్ వదులుకునేలా చేసే ఒప్పందానికి అమెరికా చాలా చేరువలోకి వచ్చేసిందని అధికార వర్గాలు స్పష్టంచేశాయి.






## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

ముత్యంరెడ్డి, కల్పన, పండరి

ఆపై జేసీబీతో గొయ్యితీసి శవం పూడ్చివేత

నారాయణఖేడ్: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఓ మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి మృతదేహాన్ని పూడ్చిపెట్టింది. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా మనూరు మండలం ఎల్గోయి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ హత్య ఉదంతం తొమ్మిది రోజుల అనంతరం ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం..



2లో

## తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ

- తిరుమలలో బాట గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లు...
- శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 30 గంటల సమయం
- బాట గంగమ్మ ఆలయం వరకు చేరిన క్యూలైన్లు
- నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు
- నిన్న శనివారం 97 వేల మందికి పైగా స్వామివారి దర్శనం

## ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

### ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి

జగన్‌తో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పారన్న ప్రొఫెసర్ నాగేశ్వర్

ఈ విషయాన్ని పవన్ జనసేన నేతలతో చెప్పారని వెల్లడి

ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీ తొత్తు అంటూ జనసైనికుల మండిపాటు

పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు.. కేసులు నమోదు



2లో

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం

రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల

పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.



# శ్రీరామ్ నామ్ మహిళా మండల్ వారి ఆధ్వర్యంలో కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులకు ఘన సన్మానం

**- కపిల్ కుమార్ అగర్వాల్ కు మెమొంటో అందించిన -శ్రీరామ్ నామ్ మహిళా మండల్**





**వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో**

బేగంబజార్ శ్రీరామ్ నామ్ మహిళా మండల్ వారి ఆధ్వర్యంలో కృష్ణగోపాల్ సేవా సమితి సభ్యులకు ఆత్మీయతతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సతీష్ యాదవ్ మరియు సునీల్ దారాడే పాల్గొన్నారు.శ్రీరామ్ నామ్ మహిళా మండల్ సభ్యులు సమితి సభ్యులను సన్మానించడంతో పాటు, ఈ తీవ్రమైన వేసవిలో ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా రుచికరమైన కుల్ఫీ పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు। ఈ సేవా కార్యక్రమాన్ని అందరూ ఆనందంగా స్వీకరించారు. కృష్ణగోపాల్ సేవా సమితి తరఫున శ్రీరామ్ నామ్ మహిళా మండల్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు సుఖసంతోషాలు, ఐశ్వర్యం మరియు విజయాలతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాముఈ కార్యక్రమంలో శ్రీరామ్ నామ్ మహిళా మండల్‌కు చెందిన అన్ని అధికారులు మరియు సభ్యులు పాల్గొన్నారు

# సౌత్ హైదరాబాద్ లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం- - మహేశ్వరం మండలంలో పెట్టుబడులకు సినిమా పరిశ్రమ ఆసక్తి

**- మహేశ్వరంలో 309ఎకరాల ఎలక్ట్రికల్ సేజ్ తో ఈ ప్రాంతం పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్**

**- ఫామ్ విల్లా ప్లాట్స్ కొనుగోలుకై ఇన్వెస్టర్ల ఆసక్తి... సౌత్ హైదరాబాద్ వైపే పెట్టుబడిదారుల చూపు**










**వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో** గ్రేటర్ సిటీ పరిధి మహేశ్వరం మండలంలో రియల్ ఎస్టేట్ పుంజుకోవడంతో భారీ నిర్మాణాలు ,విల్లా ప్రాజెక్టుల, ఫామ్ హౌస్ నిర్మాణాల జోరు పెరుగుతుంది, ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యత పెరిగింది, మహేశ్వరం మండలం ప్రాంతంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది, ఇప్పటికే ప్రసిద్ధి చెందిన ఎలక్ట్రికల్ సేజ్ లో( విప్రో) (మలబార్ గోల్డ్ )(జెఎస్డబ్ల్యు ఎనర్జీ) (నీలి సైకిల్) (అమర్ రాజా బ్యాటరీస్) (లెన్స్ కాట్) లాంటి అనేక అంతర్జాతీయ పరిశ్రమలు నిర్మాణాలు జరుగుతున్నది వీటితోపాటు అనేక విద్యాసంస్థలు ఉండడం. పెద్ద సంఖ్యలో విల్లాలు,ఫామ్ హౌస్ లు నిర్మించుకోవడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు, ఇక్కడ అనేక నిర్మాణాలు చేపట్టడంతో మహేశ్వరం మండలం అభివృద్ధిలో వేగంగా దూసుకెళ్తుంది ప్రభుత్వం భవిష్యత్తులో ఏర్పాటు చేయబోయే పలు క్లస్టర్లకు కూడా కేరాఫ్ అడ్రస్ గా ఉండడంతో ఈ ప్రాంతంలో భూములు ధరలు భారీగా పెరిగే ఛాన్స్ ఉందనే రియల్ ఎస్టేట్ వర్గాలు అంచనా తో ఇక్కడ పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఫామ్ లేఔట్ లు కూడా ఏర్పాటు చేశారు, ప్రజలు భూమిపై ఇన్వెస్ట్ చేయడానికి ఈ ప్రాంతానికి నిత్యం ఆంధ్ర, హైదరాబాద్ నగర ప్రజలు, తెలంగాణలోని పలు జిల్లాల నుంచి వస్తూ ఉన్నారు

# లోక్ సభ సీట్లపై నారా లోకేష్ వర్సెస్ షర్మిల

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై టీడీపీ నేత నారా లోకేష్ లేనిపోని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసి, మెరుగైన మానవాభివృద్ధి సూచికలను సాధించిన దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించకూడదన్నదే తమ పార్టీ స్పష్టమైన వైఖరి అని ఆమె పునరుద్ఘాటించారు. కేవలం లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు రక్షణ లభించదని, పార్లమెంటులో వాటి సాపేక్ష ప్రాతినిధ్యం, రాజకీయ పలుకుబడి తగ్గకుండా చూడటమే అసలైన సవాల్ అని ఆమె అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత పి.చిదంబరం ట్వీట్ కు బదులిస్తూ నారా లోకేష్ చేసిన పోస్ట్ పై షర్మిల ఈ విధంగా స్పందించారు. ఈ అంశంపై శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. "దక్షిణాది రాష్ట్రాల గొంతుకను తగ్గించే ఎలాంటి పునర్విభజన ప్రక్రియనైనా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తోంది. దీనిపై తిరుగులేని రాజ్యాంగ హామీ ఉండాలని మేం డిమాండ్ చేశాం. ఆర్టికల్ 81 ప్రకారం చూస్తే, ఆంధ్రప్రదేశ్‌కు సంఖ్యాపరంగా సీట్లు పెరిగినా, అధిక జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య బలం, నిర్ణయాధికారం తగ్గిపోయే ప్రమాదం ఉంది," అని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ సమస్యకు ప్రత్యామ్నాయాలను అన్వేషించడంలో విఫలమైందని ఆమె ఆరోపించారు. "రాజ్యాంగ నిపుణులు సూచించినట్లుగా స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, రాష్ట్రాలకు, స్థానిక సంస్థలకు మరిన్ని ఆర్థిక, పరిపాలనా అధికారాలు ఇవ్వడం, వికేంద్రీకరణను ప్రోత్సహించడం వంటి మార్గాలను కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదు. కేవలం లోక్‌సభ సీట్లను పెంచడమే ఏకైక పరిష్కారంగా చూపింది," అని ఆమె పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో పార్లమెంటు సమావేశాల రోజుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని, ఇప్పటికే జాతీయ చర్చల్లో దక్షిణాది రాష్ట్రాల వాణిని అణచివేస్తున్నారని షర్మిల విమర్శించారు. "సమాఖ్య సమతౌల్యాన్ని, పార్లమెంటరీ పనితీరును కాపాడకుండా సభను విస్తరిస్తే, వ్యక్తిగత ప్రాతినిధ్యం, అర్థవంతమైన చర్చ మరింత బలహీనపడతాయి. దక్షిణాది రాజకీయ ప్రాబల్యాన్ని శాశ్వతంగా కాపాడతామని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ఎప్పుడూ స్పష్టమైన రాజ్యాంగ హామీ ఇవ్వలేదు. ఒకప్పుడు సమాఖ్య స్ఫూర్తి కోసం, దక్షిణాది ప్రయోజనాల కోసం పోరాడిన టీడీపీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు, దక్షిణాదికి ఎలాంటి రక్షణలు కోరకుండా బీజేపీ అస్పష్ట వైఖరిని సమర్థించడం విడ్డూరంగా ఉంది," అని ఆమె అన్నారు. సమాఖ్య సమతౌల్యాన్ని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని, సహకార సమాఖ్య స్ఫూర్తిని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మెరుగైన పాలన అందించిన రాష్ట్రాలను రాజకీయంగా శిక్షించే వ్యవస్థగా భారత ప్రజాస్వామ్యం మారకూడదని షర్మిల స్పష్టం చేశారు. ఈ మేరకు నారా లోకేష్ చేసిన ఓ ట్వీట్ ను ఆమె రీపోస్ట్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై ఏపీ మంత్రి నారా లోకేష్, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత చిదంబరంను లక్ష్యంగా చేసుకుని పలు కీలక ప్రశ్నలు సంధించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 81 ప్రకారం 1971 జనాభా లెక్కల

## అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్...

(మొదటి పేజీ తరువాయి)

ఏరియాల్లో లోకల్ హాలిడేస్ (స్థానిక సెలవులు) ప్రకటించేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. గవర్నమెంట్ ఆఫీసులకు స్థానికంగా సెలవులు ఇవ్వాలా? లేక టైమింగ్స్ మార్చాలా? ఎన్ని రోజులు సెలవు ఇవ్వాలనే దానిపై త్వరలోనే పూర్తి క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. ఈ రివ్యూ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇచ్చారు. తీవ్రమైన హీట్ వేవ్ పరిస్థితులను తట్టుకునేలా ప్రతి ఊరిలో, పట్టణాల్లోని మెయిన్ సెంటర్లలో టెంట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసం చల్లని తాగునీరు, మజ్జిగ, అలాగే వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ (ూ=ూ) ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా సమ్మర్ సీజన్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా కూడా డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలను ఆదేశించారు. ఎండల తీవ్రతపై ప్రజలు ఎలాంటి ప్రికాషన్స్ తీసుకోవాలో అవేర్‌నెస్ కల్పించడానికి జిల్లా కలెక్టర్లందరూ ప్రెస్ మీట్స్ నిర్వహించాలని సీఎం చంద్రబాబు డైరెక్ట్ చేశారు. వాతావరణ హెచ్చరికలను బట్టి ప్రజలను అలర్ట్ చేయాలని చెప్పారు. అమరావతిలో జరిగిన ఈ ఇంపార్టెంట్ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జూ) సాయి ప్రసాద్‌తో పాటు విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య, పురపాలక, పంచాయతీరాజ్ శాఖల టాప్ అఫీషియల్స్ పాల్గొన్నారు. ప్రజలు కూడా మధ్యాహ్నం వేళల్లో అనవసరంగా బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## సైప్రస్‌తో సుదృఢ బంధం

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ రంగాల్లో భారతీయ కంపెనీలకు వాణిజ్య మూలధనాన్ని అందుబాటులోకి తెచ్చి, కొత్త మార్గాలను తెరుస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో భారతదేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న షిప్పింగ్, సముద్ర పరిశ్రమల్లో పెట్టుబడులను పెంచుతుందని వెల్లడించారు. 'భారత్, సైప్రస్ స్నేహబంధం ఎన్నోసార్లు కాలపరీక్షలకు నిలిచిందని గుర్తుచేశారు. ఈ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలన్న నిర్ణయంతో ఇరుదేశాల బంధానికి కొత్త ఆశయాలను, కొత్త ఊపును ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. అలాగే సైబర్ సెక్యూరిటీ డైలాగ్‌ను ఏర్పాటు చేసుకోబోతున్నట్లు రెండు దేశాలు ప్రకటించాయి. భారత్‌యూరప్ సంబంధాలు మెరుగుపడటాన్ని మోదీ ప్రస్తావించారు. అవి ఒక కొత్త స్వర్ణయుగంలోకి ప్రవేశించాయని అన్నారు. మౌలిక సదుపాయాలు, నౌకా రవాణా వంటి కీలక రంగాల్లో సహకారం కోసం భారత్, సైప్రస్‌లు ఒక సంయుక్త టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాయని నికోస్ క్రిస్టోడౌలైడ్స్ తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళికంగా రాజకీయ అనిశ్చితి నెలకొన్న ఈ తరుణంలో యూరోపియన్ యూనియన్ (ఈయూ), భారత్ మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## మా నాన్న ఉత్తరం రాశారు, మా తాత కల కన్నారు అంటే నమ్మేవాళ్ళు ఎవరూ లేరు బ్రదర్

(మొదటి పేజీ తరువాయి)

ఒక ప్రాజెక్టు ప్రారంభమవ్వడమంటే కేవలం రిబ్బన్ కటింగ్ కాదని, అది దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణల కలయిక అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గం, కొండాపురం మండలం టి.కొండూరు గ్రామంలో రూ.3,000 కోట్లతో నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ (ూూజూ) వారి 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ, "మా నాన్న ఉత్తరం రాశారు, మా తాత కల కన్నారు, నేను ఆత్మలతో మాట్లాడాను అంటే ఇప్పుడు నమ్మేవాళ్ళు ఎవరూ లేరు బ్రదర్. మా బ్రాండ్ జాబ్ క్రియేషన్ అయితే... మీ బ్రాండ్ గొడ్డలి" అంటూ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. రికార్డు సమయంలో ఎస్ఏఈఎల్ ప్రాజెక్టు పూర్తి కావడం స్థానిక రైతుల, జమ్మలమడుగు యువత విజయమని లోకేష్ ప్రశంసించారు. "మీ సహకారం వల్లనే ఈ భారీ ప్రాజెక్టు కేవలం 11 నెలల్లో పూర్తయింది. ఈరోజు రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఇక్కడ మెగా సోలార్ పార్క్, అదానీ, చింతా గ్రీన్, జెన్‌కోఎన్టీపీసీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులతో పాటు ఇప్పుడు ఎస్ఏఈఎల్ ను కూడా తీసుకువచ్చింది మనమే. కంపెనీలు తేవాలన్నా, ఉద్యోగాలు కల్పించాలన్నా అది బ్రాండ్ సీబీఎన్‌కే సాధ్యం" అని లోకేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన విజయవంతం కావడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేష్ వివరించారు. "మొదటిది బ్రాండ్ సీబీఎన్. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకత్వం ఉండటంతో పెట్టుబడిదారులు ఏపీ వైపు చూస్తున్నారు. రెండవది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. వేగంగా నిర్ణయాలు తీసుకుని, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం మా విధానం. ఈ ప్రాజెక్టే దానికి నిదర్శనం. మూడవది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ మద్దతుతో రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతోంది" అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్, డ్రోన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో 22 ప్రత్యేక గ్రోత్ క్లస్టర్లను నిర్మిస్తున్నామని లోకేష్ తెలిపారు. "ఆధునిక ఆర్థిక వ్యవస్థకు ఆవిష్కరణలే కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భవిష్యత్తు కోసం ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్‌లను నిర్మిస్తున్నాయి" అని ఆయన వివరించారు. ఎస్ఏఈఎల్ సంస్థతో తన తొలి పరిచయాన్ని లోకేష్ గుర్తుచేసుకున్నారు. "ఢిల్లీలో ఒక టెలికాం ఆపరేటర్ల సమావేశంలో ఎస్ఏఈఎల్ నాయకత్వాన్ని కలిశాను. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులపై వారికున్న ఉత్సాహం, దీర్ఘకాలిక ప్రణాళిక నన్ను ఆకర్షించింది. వారి తపనను నేను వెంటనే గ్రహించగలిగాను" అని ఆయన నాటి సంఘటనను వివరించారు. పంజాబ్ కేంద్రంగా పనిచేసే ఒక కంపెనీ ఏపీలో విజయవంతం కాగలదా అనే సందేహం మొదట కలిగిందని, కానీ ఎస్ఏఈఎల్ బృందం క్షేత్రస్థాయిలో స్థానిక సమాజంతో మమేకమై పనిచేయడం చూశాక ఆ సందేహం తొలగిపోయిందని లోకేష్ అన్నారు. "వారు రైతులు, గ్రామస్థులు, అధికారులు, కార్మికులతో కలిసికట్టుగా పనిచేసి, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని ముందుకు సాగారు. ఆ స్ఫూర్తే ఈ ప్రాజెక్టు విజయానికి కారణం," అని ఆయన ప్రశంసించారు. ూూజూ సంస్థ రూ.3,000 కోట్ల పెట్టుబడితో, 2,400 ఎకరాల విస్తీర్ణంలో రెండు భారీ 300 మెగావాట్ల ప్రాజెక్టులను కేవలం 11 నెలల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించిందని లోకేష్ తెలిపారు. పంజాబ్, రాజస్థాన్‌లోని ఎస్ఏఈఎల్ సొంత ప్లాంట్లలో తయారైన 12 లక్షలకు పైగా అత్యాధునిక సోలార్ మాడ్యూళ్లను ఈ ప్రాజెక్టులో వినియోగించారు. ఈ ఒక్క ప్రాజెక్టుతోనే ఏటా సుమారు 11 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను నివారించవచ్చని అంచనా. ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను 25 ఏళ్ల ఒప్పందం ప్రకారం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జాతీయ గ్రిడ్‌కు సరఫరా చేస్తారు. "ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కేవలం క్లీన్ ఎనర్జీని వినియోగించడమే కాదు, దేశానికి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతోంది. భారతదేశ హరిత ఇంధన విప్లవానికి ఏపీ నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉంది," అని లోకేష్ స్పష్టం చేశారు.



# రాయికల్ ప్రథమ పోచమ్మ తల్లికి బోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కేశవ నగర్ లో విశ్వబ్రాహ్మణ మనుమయ భక్త బృందం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి ఆదివారం బోనాలు ఘనంగా సమర్పించారు. ఈ సందర్భంగా మాటలు ఇంటింటికి బోనం తీస్తూ డప్పు చప్పుల్లు పోతరాజుల నడుమ భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. రాయికల్లో ప్రథమ పోచమ్మ తల్లికి గత సంవత్సరం పున విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేసిన సందర్భంగా 11 నెలలలో మారుబోనం తీయడానికి విశ్వబ్రాహ్మణ కులస్తులు అందరూ కలిసి ఐకమత్యంతో ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి నరహరి, గట్టుపల్లి శ్రీనివాస్, గట్టుపల్లి నర్సయ్య, పెడివెల్లి నడిపి నర్సయ్య, ఇమ్మడి విజయ్ కుమార్, పెడివెల్లి అభినవ్, గట్టుపల్లి రవి కిరణ్, గట్టుపల్లి నవీన్ లతోపాటు భక్తులు మాతలు తదితరులు పాల్గొన్నారు.




## జ్ఞాపకాల తోటలో స్నేహ గీతం, పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో 2005-06 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు రెండు దశాబ్దాల కాలం తర్వాత ఆదివారం రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్స్ లో కలుసుకున్నారు. తమ పాఠశాల జ్ఞాపకాల ను పంచుకున్నారు. ఆనాడు తమకు వివిధ సబ్జెక్టులను బోధించిన ఉపాధ్యాయులు టి. అనంత గిరిధర్, గాజెంగి వెంకటయ్య, పొన్నం రమేష్ కామని లక్ష్మయ్య, చెరుకు మహేశ్వర శర్మ,కన్నవేని మల్లారెడ్డి,లక్కాడి రాజారెడ్డి రంగోజి శ్రీనివాస్ జగదీశ్వర్, ఉమా రాణి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 2005-06 బ్యాచ్ విద్యార్థులు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు తెలిపారు. ఇరవైసంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకునే అవకాశం వచ్చిందని ఆనందించారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే స్థాయికి విద్యార్థులు ఎదగడం గర్వకారణంమని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొల్లె రమేష్, అబ్దుల్ వాజిద్ , అందె శంకర్,ఆకు రాజేందర్, వంగల ప్రవీణ్ జె.బాపురావు, మ్యకల తిరుపతి , సాదిక్, కళ్యాణ్, రామెల్లి సురేష్ ముజాహిద్ ముజ్జు ,చెలిమెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా పోచమ్మ బోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో మాదిగ సంఘం ఆధ్వర్యంలో లోకమాత రేణుక (ఎల్లమ్మ ) పండగను పురస్కరించుకుని పోచమ్మ బోనం ఎత్తారు. ఉదయం వేకువజామునే లేచిన మహిళా మణులు భక్తిశ్రద్ధలతో బోనం వండి నిలారంతో పోచమ్మ తల్లి మమ్మల్ని చల్లంగా చూడాలని పబ్బతి పట్టి ఎల్లమ్మ లంద వద్ద బోనాలను ఉంచి దావతి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలని నుండి మార్కెట్ మీదుగా పోచమ్మ ఆలయం వరకు అనంతరం పోచమ్మ ఆలయంలో వరకు ఘనంగా డబ్బుల చప్పుడు స్వడితో బోనలను పోచమ్మ గుడికి తీసుక వచ్చి అమ్మ వారికి బోనం సమర్పించారు. మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన, కుల, డప్పుల సంఘం, మహిళలు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకుడు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 24 : సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఉన్న మెట్టుగూడకు చెందిన రాము కుటుంబంలో ఇటీవల ఆయన తండ్రి మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పిన ర్యాల రాజేందర్ యాదవ్, తన వంతుగా రూ.4,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అష్టమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

### స్వామి వారికి పంచామృత అభిషేకం

### ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మే 24

ఆదివారం భానువాసరే వైశాఖ మాసం శుక్ల పక్షం అష్టమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట



రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ సహా కోశాధికారి వడ్ల గట్ట గోపి-స్వాతి, కార్యదర్శి వడ్లగట్ట శంకర్, సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్, మండలలోజు రవీందర్, వాసం శ్రీనివాస్, గుడిసె వెంకటరాజం, ప్రవీణ్ కుమార్, కావ్యశ్రీ, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్నేశ్వర విఘ్నేశ్వర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24 విగ్నేశ్వర విఘ్నేశ్వర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ రాయికల్ అదివారం రోజు రాయికల్ మండలం యొక్క ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ యొక్క ఎన్నికలు నిర్వహించడం జరిగింది. గుగ్గిల రాజు అధ్యక్షుడుగా గెలవడం జరిగింది. కోరుకొండ శేఖర్ ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శి ఎన్నుకోవడం జరిగింది. నాయన శివకుమార్ కోశాధికారిగా గెలవడం జరిగింది. ఇట్టి ఎన్నికల నిర్వహణ జగిత్యాల జిల్లా కోర్ట్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు కస్తూరి శ్యాంసుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శ జిల్లా కోశాధికారి అంగడి వంశీకృష్ణ అలాగే రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కస్తూరి రాకేష్, ఉపాధ్యక్షులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేముల శ్రీనివాస్. ఇట్టి ఎన్నికలు సామల కార్తీక్, సిరిపురం అజయ్ నిర్వహించారు.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు

### ఆహుతయిన విలువైన వస్తువులు

వార్త మిర్రర్, మందమర్రి, మే 24:

మందమర్రి పట్టణంలోని దీపక్‌నగర్‌లో ఆదివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో మంటలు చెలరేగి భారీ ఆస్తి నష్టం సంభవించింది. ఈ ఘటనలో ఇంట్లోని విలువైన వస్తువులు, నగదు, బంగారం పూర్తిగా కాలిపోయాయి. దీపక్‌నగర్‌కు చెందిన తంగళ్లపల్లి భాగ్యలక్ష్మి అనే వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తోంది. ఉదయం సమయంలో ఇంటి విద్యుత్ మెయిన్ బాక్స్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. కొద్ది సేపట్లోనే మంటలు ఇంటి ముందు గది, సీలింగ్ వరకు వ్యాపించి ఇంట్లోని టీవీ, ఇన్వర్టర్, విద్యుత్ పరికరాలు, టేకు కలప సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. అలాగే చికిత్స నిమిత్తం బ్యాంకు నుంచి తీసుకొచ్చి ఇంట్లో దాచిన రూ.20 వేల నగదు, పావు తులం బంగారు ఉంగరం కూడా మంటల్లో కాలిపోయినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తాను చికిత్స కోసం డబ్బులు సిద్ధం చేసుకున్నానని, ఇప్పుడు అన్నీ కోల్పోయానని కన్నీటి పర్యంతమైంది. ఇంటి నుంచి దట్టమైన పొగలు రావడం గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బెల్లంపల్లి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. స్థానికులు కూడా నీళ్లు చల్లి మంటలను నియంత్రించడంలో సహకరించారు. సమయానికి మంటలను ఆర్పకపోతే ప్రమాదం మరింత విస్తరించే అవకాశం ఉండేదని స్థానికులు తెలిపారు. ఈ




అగ్నిప్రమాదంలో సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాథోడ్ గణపతి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు రామసాని శేఖర్, కాంగ్రెస్ నాయకుడు సోత్కు సుదర్శన్ లు బాధితురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని బాధితురాలు కోరింది.


# పదవ తరగతి మిత్రుడి అకాల మరణం

### అండగా నిలిచిన శివన్నగూడ 2000-2001 బ్యాచ్.

మర్రిగూడ( వార్త మిర్రర్ ): శివన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 ఎస్ఎస్సీ బ్యాచ్, కుదాభక్షిపల్లి పూర్వ విద్యార్థి నాంపల్లి రాజు అకాల మరణం చెందడంతో, ఆయన కుటుంబానికి పాత స్నేహితులు అండగా నిలిచారు. రాజు హఠాన్మరణంతో తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన, సహచర మిత్రులంతా ఐక్యమత్యంతో ఒకతాటిపైకి వచ్చి, తమ స్నేహ బంధాన్ని చాటుకున్నారు. ఎన్నో ఏళ్లు గడిచినా తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, కష్టసమయంలో ఉన్న మరణించిన మిత్రుడి కుటుంబానికి 61,501 ఆర్థిక సహాయాన్ని అందించారు. పూర్వ విద్యార్థులంతా రాజు కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ నగదును అందజేశారు. స్నేహం అంటే కేవలం సంతోషాలను పంచుకోవడం మాత్రమే కాదని, కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలబడటమేనని నిరూపిస్తూ.. ఈ ఆపత్కాలంలో తమవంతు సహాయం ఆ కుటుంబానికి కొంత ఉపశమనాన్ని, ధైర్యాన్ని ఇస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రాజు కుటుంబానికి ఆర్థికంగా, మద్దతుగా నిలిచిన 2000-2001 పదవ తరగతి మిత్రులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## రాయికల్ లో వడదెబ్బతో ఇద్దరు వృద్ధురాళ్లు మృతి






వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో ఎండల తీవ్రత ఇద్దరు వృద్ధురాళ్లను బలితీసుకుంది. వడదెబ్బ కారణంగా వేర్వేరు వార్డుల్లో ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఎనిమిదో వార్డుకు చెందిన శ్రీగద్దె భూమక్క (వృద్ధురాలు) నిన్న వడదెబ్బతో ఇంట్లోనే కన్నుమూశారు. ఆమె నలుగురు కుమారుల్లో ఒకరు గతంలోనే మరణించగా, ఇద్దరు ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లారు. మరో కుమారుడు మానసిక వికలాంగుడు. కోడళ్లు సమీపంలోనే వేరే ఇళ్లలో ఉంటున్నారు. నిన్నటి నుంచి భూమక్క బయటకు రాకపోవడంతో, శనివారం కోడళ్లు ఇంట్లోకి వెళ్లి చూడగా ఆమె అప్పటికే మృతి చెంది ఉన్నారు. ఈరోజు అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణం లోని పోచమ్మ వాడలో ఎద్దండి రాజవ్వ అనే వృద్ధురాలు వయసు 85 సంవత్సరాలు ఆమె కూడా వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# నూతన కార్యవర్గ ఎన్నిక





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో గుడేటి రెడ్డి రైతు సంఘం కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కుల సభ్యులందరు కలిసి అధ్యక్షులుగ ఏనుగు కాశిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎల్లాల రాజేంధర్ రెడ్డి, కార్యదర్శిగా ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా చిట్టెటి రఘునందన్ రెడ్డి లను, సలహాదారులుగా సోమ లక్ష్మారెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# వివాదాస్పద భవంతి



పోలండ్‌లోని నోటెకా అభయారణ్యంలో ఈ భవంతి నిర్మాణం వివాదాస్పదంగా మారింది. నదిలో కృత్రిమ దీవిని ఏర్పాటు చేసుకుని, దానిపై మధ్యయుగాల శైలిలో దాదాపు ఎనిమిదేళ్లుగా నిర్మిస్తున్న ఈ భవంతి గురించిన వివరాలు ఇప్పటికీ పూర్తిగా ఎవరికీ తెలియవు. ఎవరు ఎందుకు ఈ భవంతిని నిర్మిస్తున్నారనే దానిపై అనేక వదంతులు ప్రచారంలో ఉన్నాయి. ఈ భవంతి నిర్మాణాన్ని 2015లో ప్రారంభించారు. దీని నిర్మాణం దాదాపు పూర్తయ్యే దశలో ఉంది. ఇది 2025 నాటికి పూర్తి కాగలదని అంచనా. అభయారణ్యంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవంతి గురించి జనాలకు కొంత ఆలస్యంగా తెలిసింది. దీనిపై స్థానిక పర్యావరణవేత్తలు గగ్గోలు చేయడంతో 2020లో ఏడుగురు కార్మికులను అదుపులోకి తీసుకున్నారు. ఏళ్ల తరబడి నిర్మాణం సాగుతున్నా, దీనిపై పట్టించుకోనందుకు స్థానిక గవర్నర్‌కు పదవి ఊడింది.

అయినా, ఈ భవంతి నిర్మాణం వెనుక ఎవరు ఉన్నారనేది మాత్రం స్పష్టంగా బయటపడలేదు. ఈ పరిణామాల తర్వాత కూడా ఈ భవంతి నిర్మాణం యథా ప్రకారం కొనసాగుతూనే ఉంది. ఈ భవంతి నిర్మాణానికి దాదాపు 75 మిలియన్ పౌండ్లు (రూ.78.94 కోట్లు) ఖర్చవుతుందని ఒక అంచనా. ఈ భవంతి నిర్మాణం వెనుక జాన్ కుల్సిక్ అనే పోలిష్ కోటీశ్వరుడు ఉన్నట్లు ఒక వదంతి ప్రచారంలో ఉంది.

నిజానికి అతడు ఈ నిర్మాణం ప్రారంభించే నాటికే 2015లో మరణించాడు. అయితే, తాను జీవించి ఉండగానే, మరణించినట్లు ప్రచారం చేసుకుని, తెరవెనుక ఉండి ఈ నిర్మాణం కొనసాగిస్తున్నాడనే ప్రచారం బలంగా ఉంది. పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ నిర్మాణాన్ని నిలిపివేయడానికి పోలిష్ అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా, అవేవీ నెరవేరలేదు. అలాగే ఈ

# 2023లో గూగుల్‌లో అత్యధికంగా ఏ ఫుడ్ కోసం వెతికారో తెలుసా?



**ఈ ఏడాది ముగింపు దశకు చేరుకుంది. మరికొన్ని రోజుల్లోనే 2024లో అడుగు పెట్టబోతున్నాం. కొత్త ఏడాదికి స్వాగతం పలకడానికి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. 2023లో ఫ్యాషన్, బ్యూటీ, ఫుడ్ విషయంలో అనేక కొత్త ట్రెండ్స్ వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది ఫుడ్ రెసిపిల్లోనూ వెరైటీ ప్రయోగాలెన్నో చూశాం. అలా 2023లో గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన 10 ఆహార పదార్థాలుఏంటో**

**మిల్లెట్స్**

2023 సంవత్సరంలో గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన ఆహార పదార్థాల్లో మిల్లెట్స్? పేరు ముందుంది. మిల్లెట్స్ తయారీ విధానం, దాని ప్రయోజనాలు తెలుసుకోవడానికి నెటిజన్లు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపించారు. దీనికి ప్రధాన కారణం.. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ఐక్యరాజ్యసమితి 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించడమే.

**అవకాడో**

అవకాడో ఒక అమెరికన్ ఫ్రూట్. దీన్ని తెలుగులో వెన్నపండు అంటారు. గూగుల్‌లో అత్యధికంగా వెతిక ఆహార పదార్థాల్లో అవకాడో ఒకటి. అవకాడలో విటమిన్లు, ఖనిజాలు, పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఈ ఫ్రూట్‌కి బాగా డిమాండ్ ఉంది. అరటిపండు కంటే అవోకాడోలో ఎక్కువ పొటాషియం ఉంది. అవకాడో తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ నుంచి డిన్నర్ వరకు అవకాడోను పలు స్మూతీల్లో, సలాడ్స్‌లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇది కాస్త కాస్ట్‌లీ అయినప్పటికీ అవకాడోలోని పోషకాలు, హెల్తీ ఫ్యాట్ ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ కారణంగానే గూగుల్ మోస్ట్ సెర్చ్‌డ్ ఫుడ్ ఐటెమ్స్‌లో ఒకటిగా నిలిచింది.

**మటన్ రోగన్ జోష్**

గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్ చేసిన ఫుడ్ ఐటమ్స్‌లో మటన్ రోగన్ జోష్ మూడో స్థానం దక్కించుకుంది. ఇది పాపులర్ కశ్మీరీ వంటకం. నాన్ లేదా రైస్‌తో తినే ఈ స్పైసీ ఫుడ్‌కు మంచి ఆదరణ ఉంది. ఈ ఏడాది ఎక్కువుగా సెర్చ్ చేసిన టాప్-3 ఐటెం ఇది.

**కతి రోల్స్**

2023లో గూగుల్‌లో ఎక్కువగా వెతికిన ఆహార పదార్థాల్లో కతి రోల్స్ నాలుగో స్థానంలో నిలిచింది. కోల్‌కతాలోని పాపులర్ స్ట్రీట్‌ఫుడ్స్‌లో ఇది ఒకటి. రోల్స్‌లో స్టఫింగ్ కోసం వెజ్ లేదా నాన్‌వెజ్‌ను ఎంచుకోవచ్చు. వీటిని చట్నీ లేదా సాస్‌తో వడ్డిస్తారు.

**టిన్ట్ ఫిష్**

చేపల్లో ప్రోటీన్, ఒమేగా-2 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయన్న విషయం తెలిసిందే. 2023లో ఎక్కువగా సెర్చ్ చేసిన వంటకాల్లో టిన్ట్ ఫిష్ కూడా ఉంది. సలాడ్,శాండ్‌విచ్, పాస్తా,,క్యాస్రోల్ వంటకాల్లో ఎక్కువగా టిన్ట

